# యన్.టి.ఆర్. కళాపరిషత్ - 20వ వార్షికోత్సవం

1999లో రాష్ట్రస్థాయి సాంఘిక నాటకాల రంగస్థల ప్రస్థానంగా ప్రయాణం మొదలు పెట్టిన యన్.టి.ఆర్. కళాపరిషత్, 2011 నుండి భారతీయం స్ఫూర్తితో కళార్చనకు వేదిక అయినది. ఈ 20వ వార్షికోత్సవం సందర్భంగా యన్.టి.ఆర్. కళాపరిషత్ ఎంపిక చేసిన నాటకాలేకాక సంక్రాంతి పండుగ రోజులలో మూడుసురభి నాటకాలకు, మూడుజాతీయ ప్రత్యేక నాటకాలకు, ఒక టిక్కెట్ నాటకానికి, మూడు స్థానిక చిన్నారుల రూపకాలకు వేదికనిస్తుంది.

**14.01.2019 - సోమవారము, సాయంత్రం -7.00లకు**

శ్రీ సాయి సంతోషి నాట్య మండలి (సురభి), శేరిలింగంపల్లి, హైదరాబాద్ వారి

**"శ్రీకృష్ణ లీలలు"** పద్యనాటకము

ఇతివృత్తం: దానవుడైన కంసుని బారి నుండి మానవలోకాన్ని రక్షించడానికి బాల కృష్ణుడు ప్రదర్శించిన లీలలు

**15.01.2019 - మంగళవారము, సా. -7.00లకు**

శ్రీ సాయి సంతోషి నాట్యమండలి (సురభి), శేరిలింగంపల్లి, హైదరాబాద్ వారి

**"మాయాబజార్"** పద్య నాటకము

ఇతివృత్తం: రేవతీ బలరాముల అభీష్టానికి వ్యతిరేకంగా అభిమన్యు శశిరేఖల కళ్యాణం జరిపించడానికి శ్రీకృష్ణ ఘటోత్కచులు సృష్టించిన మాయాబజార్

**16.01.2019 - బుధవారము, సా.-7.00లకు**

శ్రీ సంతోషి నాట్య మండలి (సురభి) హైదరాబాద్ వారి **"బాలనాగమ్మ"** పద్యనాటకము

ఇతివృత్తం: పానుగంటి మహారాణి బాలనాగమ్మను మోహించి, బంధించిన మాయలపకీరును ఆమె కుమారుడైన బాలవర్ధి సంహరించిన సాహసగాథ

**17.01.2019 - గురువారం, సా. -7.00 లకు**

శ్రీ నందమూరి తారక రామారావు కల్చరల్ అసోసియేషన్, ఒంగోలు వారి

**"లవకుశ"** పౌరాణిక నాటకం

నాటకీకరణ, దర్శకత్వం : **సూదనగుంట వెంకటేశ్వర్లు**

ఇతివృత్తం: ప్రజావాక్పరిపాలనే ప్రభువుల కర్తవ్యంగా భావించిన శ్రీరాముని ధర్మ నిరతకు, సీతాదేవి సహన శీలతకు, తండ్రిని మించిన తనయులు అనిపించుకున్న లవకుశుల అసమాన ప్రతిభకు ఒక దర్పనమే ఈ పౌరాణిక బాలల నాటకం

**18.01.2019 - శుక్రవారం, సా. -7.00 లకు**

## యన్.టి.ఆర్. వర్ధంతి మరియు పరిషత్ ప్రారంభోత్సవ సభ

**రాత్రి - 8.00 లకు**

జె.యం.జె. నాట్యమండలి, విజయవాడ వారి **"రక్తపాశం"** బైబిల్ పద్యనాటకము

రచన: **కీ.శే. రెంటపల్లి బాలస్వామి** దర్శకత్వం : **శ్రీ ఎన్. ఏసుపాదం**

ఇతివృత్తం: తల్లిదండ్రులు బిడ్డలపట్ల పక్షపాత ధోరణి వహించకుండా మంచి క్రమశిక్షణలో – నీతిమార్గంలో పెరగడానికి తమ వంతు కృషిచేయాలి.

**19.01.2019 - శనివారం, సా. -7:00లకు**

న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్, విజయవాడ వారి **"పిపీలికం"** నాటిక

రచన – దర్శకత్వం : **శ్రీ ఎమ్.ఎస్. చౌదరి**

ఇతివృత్తం: అసలు మనం ఎవరం ? ఎందుకు పుడుతున్నాం? ఎందుకు చచ్చిపోతున్నాం? ఈ పుట్టుక చావుల మధ్య మనం ఏం చేయాలి ?

**రాత్రి 8.00లకు**

అభినేత్రి ఆర్ట్స్ అకాడమి, విజయవాడ వారి **"శివం"** సంగీత నృత్యరూపకం

రచన: **వాగ్గేయకార కీర్తనలు** దర్శకత్వం : **పి. ప్రమోద్ కుమార్ రెడ్డి**

ఇతివృత్తం: కామాన్ని, మరణాన్ని జయించినటువంటి ఆ పరమశివతత్వాన్ని మరియు ఆ పరమాత్ముని లీలలను కళ్ళకుకట్టే సంగీత నృత్యరూపకం "శివం"

**20.01.2019 - ఆదివారం, సా. -7:00లకు**

సిద్ధార్థ మహిళా కళాశాల & యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్, విజయవాడ వారి

**"ఊరుభంగం"** తెలుగు జాతీయ నాటకం(అందరూ యువతులే)

రచన : **భాస మహాకవి** తెలుగు అనువాదం: **శ్రీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం** దర్శకత్వం : **శ్రీ వాసుదేవ**

ఇతివృత్తం: అహానికి, ఆత్మగౌరవానికి మధ్య తేడా ఏమిటి? పశ్చాతాపం ఎంతటి దుష్టుడిని అయినా పునీతుడుగా చేయగలదా ?

**రాత్రి 8.00లకు**

కళారాధన, నంద్యాల వారి **"భళా ఢింగరి"** బాలల నాటిక

రచన: **శ్రీ బి. కమలాకర్** దర్శకత్వం: **డా॥ జి.రవికృష్ణ**

ఇతివృత్తం: పెద్దలు పిల్లలను మంచిదారిలో నడిపిస్తే మంచి వ్యక్తులుగా మనసున్న మనుషులుగా ఎదుగుతారు. వారిని నిర్లక్ష్యం చేస్తే దారి తప్పి దానవులుగా మారుతారు.

**21.01.2019 - సోమవారం, సా. -7:00లకు**

న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్, విజయవాడ వారి

**"అమ్మకింక శెలవా?"** నాటిక

రచన – దర్శకత్వం : **శ్రీ ఎం.ఎస్.చౌదరి**

ఇతివృత్తం: అమ్మ అనంతం–అమ్మ అజరామరం–అమ్మ కోట్ల సంవత్సరాల ముదుసలి–అమ్మ అప్పుడే పుట్టిన పసిపాప. అటువంటి అమ్మను లాలిద్దాం–పాలిద్దాం–ప్రత్యక్షదైవంగా పూజిద్దాం.

**రాత్రి 8.00లకు**

క్రాంతి కూచిపూడి నాట్యాలయ, హైదరాబాద్ వారి "మోహినీ భస్మాసుర" సంగీత నృత్య రూపకం

రచన: **శ్రీ డి.ఎస్.వి. శాస్త్రి** దర్శకత్వం: **మాస్టర్ హరిరామ మూర్తి**

ఇతివృత్తం: అపాత్రదానం చెయ్యరాదు.

**22.01.2019 - మంగళవారము, సా. -7:00లకు**

ది అమెచ్యూర్స్ డ్రమెటిక్ అసోసియేషన్, చిలకలూరిపేట వారి

**"అక్క అలుగుడు–చెల్లి సణుగుడు"** హాస్య నాటిక

రచన: **అద్దేపల్లి భరత్ కుమార్** దర్శకత్వం : **శ్రీ ఎస్.కె షఫీ**

ఇతివృత్తం: అత్తారింట్లో అలిగి చెల్లింటికి వచ్చిన అక్క పడే కష్టాల హాస్యరూప కథ

**రాత్రి 8.00లకు**

వేదాంతం రామలింగ శాస్త్రి, కూచిపూడి వారి **"వినాయక చవితి"** సంగీత నృత్యరూపకం

రచన – దర్శకత్వం : **శ్రీ వేదాంతం రామలింగ శాస్త్రి**

ఇతివృత్తం: పార్వతీదేవి తన నలుగుపిండితో బొమ్మను చేసి, ప్రాణం పోసిన బాలుడు, మన బొజ్జ గణేశ్వరుడు విఙ్ఞానపతి అయిన ఇతివృత్తాన్ని సంగీత నృత్యరూపకంగా

**23.01.2019 - బుధవారము, సా. -7:00లకు**

ప్రయోగం థియేటర్ గ్రూప్, జయపూర్ వారి **"బారిష్టర్ పార్వతీశం"** జాతీయ సాంఘికనాటకం

రచన: **కీ॥శే॥ మొక్కపాటి నరసింహ శాస్త్రి** నాటకీకరణ, దర్శకత్వం: **శ్రీ తూము శివ ప్రసాద్**

ఇతివృత్తం: మనమందరం పాఠశాలలో చదివిన హాస్య నవలకి ఆధునిక రూపం.

**24.01.2019 - గురువారం, సా. -7:00లకు**

విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారి **"జీవనవేదం"** నాటిక

రచన : **శ్రీ ఆకెళ్ళ** దర్శకత్వం : **శ్రీ బి.యం.రెడ్డి**

ఇతివృత్తం: అరిషడ్వర్గాల గురించి తెలియజేసే కథ

**రాత్రి 8.00లకు**

భరత రంగస్థల అకాడమి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, హైదరాబాద్ వారి

**"బుద్ధం శరణం గచ్ఛామి"** సంగీత నృత్య రూపకం

రచన: **డా॥ ఈమని శివనాగిరెడ్డి** దర్శకత్వం: **కోకా విజయలక్ష్మి**

ఇతివృత్తం: సర్వం త్యజించి మానవాళి మేలుకోసం సత్యాన్వేషణకై బయలుదేరి ఘోరతపస్సు జేసి జ్ఞానోదయం పొంది తద్వారా అష్టాంగ మార్గాన్ని బోధించిన తథాగతుని(బుద్ధుని) జీవితం

**25.01.2019 - శుక్రవారం, సా.-7:00లకు**

అరవింద ఆర్ట్స్, తాడేపల్లి వారి **"స్వర్గానికి వంతెన"** నాటిక

రచన : **శ్రీ వల్లూరు శివప్రసాద్** దర్శకత్వం : **శ్రీ గంగోత్రి సాయి**

ఇతివృత్తం: చిట్టచివరిగా మట్టిలో మమేకం అయ్యేముందు తమ దేహాన్ని వైద్యశాస్త్ర విద్యార్ధుల అభ్యాసనకు ఉపయోగపడేలా అనుమతిస్తే మానవాళికి ఎంతో మేలు జరుగుతుంది.

**రాత్రి 8.00లకు**

నళినీ ప్రియ కూచిపూడి కళానిలయం, ఒంగోలు వారి

**"శ్రీ షిరిడి సాయి దివ్య చరితం"** సంగీత నృత్య రూపకం

రచన: **శ్రీ వై. రామ కృష్ణారావు** దర్శకత్వం : **శ్రీమతి శివకుమారి**

ఇతివృత్తం: శ్రీ షిరిడిసాయి దివ్య చరితమును కళ్ళకుకట్టే సంగీత నృత్యరూపకం

**26.01.2019- శనివారం, సా. -7:00లకు**

కళాంజలి, హైదరాబాద్ వారి **"పంజరం"** నాటిక

రచన : **శ్రీ ఆకురాతి భాస్కర్ చంద్ర** దర్శకత్వం : **శ్రీ కొల్లా రాధాకృష్ణ**

ఇతివృత్తం: కోరికలు బ్రతకడానికి సరిపడా ఉండాలిగానీ మించి ఉండకూడదు. అప్పుడే మనిషి తృప్తిగా బ్రతుకుతాడు.

**రాత్రి 8.00లకు**

శ్రీసాయి ఆర్ట్స్, కొలకలూరు వారి **"తలుపులు తెరిచే ఉన్నాయ్"** నాటిక

రచన : **శ్రీ భారతుల రామకృష్ణ** దర్శకత్వం : **శ్రీ గోపరాజు విజయ్**

ఇతివృత్తం: వృద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాలు అవసరంలేని సమాజాన్ని తయారు చేసుకోవాలి అనే భావజాలంతో సాగే నాటిక

**27.01.2019 - ఆదివారం, సా. -7:00లకు**

ఆంధ్ర నలంద మున్సిపల్ ఉన్నత పాఠశాల, గుడివాడ వారి **"శ్రీరామరక్ష"** బాలల నాటిక

రచన : **శ్రీ పి.వి.సత్యనారాయణ** దర్శకత్వం : **శ్రీ పి. కృష్ణ హితేష్**

ఇతివృత్తం: అమ్మా, నాన్న, గురువే పిల్లలకు శ్రీరామరక్ష అనే సారాంశంతో సాగే నాటిక

**రాత్రి 8.00లకు**

కళాంజలి, హైదరాబాద్ వారి **"రక్తసంబంధాలు"** నాటకం

రచన : **శ్రీ కంచర్ల సూర్యప్రకాష్** దర్శకత్వం : **శ్రీ కొల్లా రాధాకృష్ణ**

**ఇతివృత్తం:** మరుగునపడుతున్న రక్తసంబంధాలను పునరుద్ధరించే ప్రక్రియలో భాగంగా సాగే నాటకం.

**28.01.2019 - సోమవారం, సా -7:00లకు**

తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్, వరంగల్ వారి **"మహారాణి రుద్రమదేవి"** పద్యనాటకం

రచన : **శ్రీ తడకమళ్ళ రామచందర్‌రావు** దర్శకత్వం : **శ్రీ జి.వి.బాబు**

ఇతివృత్తం: కాకతీయ సామ్రాజ్య మహారాణి రుద్రమదేవి జీవిత చరిత్ర

**29.01.2019, మంగళవారము, సా. -7:00లకు**

శ్రీ మురళీకళా నిలయం, హైదరాబాద్ వారి **"వాల్మీ... అదా విషయం"** నాటిక

రచన : **శ్రీ శంకరమంచి పార్థసారథి** దర్శకత్వం : **శ్రీ టి.సుందరం**

ఇతివృత్తం: ఒక మగాడు పరాయి స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని తన జీవితంలో పడే ఇబ్బందులను హాస్యరూపంలో చూపే కథ

**రాత్రి 8.00లకు**

సాయి మంజీరా సంగీత నృత్యకళానిలయం, హైదరాబాద్ వారి **"గిరిజా కళ్యాణం"** సంగీత నృత్యరూపకం

రచన: **శ్రీ రెంటచింతల చిదంబర శాస్త్రి** దర్శకత్వం : **శ్రీ ఖాజా వెంకట సుబ్రహ్మణ్యం**

ఇతివృత్తం: శివపార్వతుల కళ్యాణమే ఈ రూపకం

